



తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపాగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ





తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 179 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజీలు : 04, వెల రూ. 4రూ/ మంగళవారం- 26 - మే - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,


## ఎబోలా ముప్పు.. ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించిన కేంద్రం




ఎబోలా ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో కేంద్రం ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.

ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు.

ఢిల్లి : ఎబోలా వైరస్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తాజాగా ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇక ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు సూచనలు చేసింది. జ్వరం, వాంతులు, అకారణ రక్తస్రావం, తలనొప్పి, వంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఎయిర్‌పోర్టు హెల్త్ ఆఫీసర్‌కు ఇమిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే వెల్లడించాలని స్పష్టం చేసింది. మిగతా..2లో

## సుప్రీంకోర్టులో నేషనల్ హైవేస్ అథారిటీకి గట్టి ఎదురుదెబ్బ!




భూ వివాదంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ)కు సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు.

తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై 'స్టే' ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

న్యూఢిల్లీ, మే 25: భూ వివాదంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI)కు సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై 'స్టే' ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. భూములు కోల్పోయిన యజమానులు పెంచిన నష్ట పరిహారాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు ఆర్డర్‌పై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ససేమిరా అంది. మిగతా..2లో

## నీది మిషన్ మోడ్ కాదు.. కమీషన్ మోడ్: రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు


2

- ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన హరీశ్ రావు
- రోహిణి కార్తె వచ్చినా ధాన్యం ఇప్పటికీ కళ్లాల్లోనే ఉందని ఆవేదన
- రైతుల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్

హైదరాబాద్: తెలంగాణలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మందగించిందని, ఐకేపీ సెంటర్లలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన ఆయన, వరి ధాన్యాన్ని పరిశీలించి అక్కడి రైతుల సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై

# మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తాం

- రాష్ట్రవ్యాప్తంగా 8వేల మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమం
- సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి అవుతుందని వెల్లడి

హైదరాబాద్: తెలంగాణలో మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం మహిళా వారోత్సవాలు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి భవనాలకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళాశక్తి భవనాలకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అన్ని కలెక్టరేట్‌లలో మహిళా సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. నాణ్యమైన ఉత్పత్తులకు వాటిని చిరునామాగా మార్చండని పిలుపునిచ్చారు. గోడౌన్‌లకు స్థలాలు ఇస్తాం : ఆడబిడ్డల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్న రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. 29 నెలల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.10 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లించామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాం ఇవ్వడం కొంతమందికి నచ్చలేదని ఆరోపించారు. మహిళలను బస్సులకు యజమానులు చేశామని,


2లో..

## కూకట్‌పల్లి బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్..


2లో..

- ఎస్ఐఆర్ పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చిన కేటీఆర్
- డూప్లికేట్ ఇళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే నగరంలో 24 గంటల పాటు తాగునీరు ఇస్తామని

## పద్మ పురస్కారాల ప్రదానం- ధర్మేంద్ర తరఫున పద్మ విభూషణ్ అందుకున్న హేమమాలిని


2

- పద్మ శ్రీ పురస్కారాన్ని అందుకున్న మహిళా క్రికెటర్ హర్మన్ ప్రీత్ కౌర్
- దివంగత ధర్మేంద్రకు పద్మ విభూషణ్

ఢిల్లి : రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జూ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు పాల్గొన్నారు. ఇద్దరు పద్మవిభూషణ్, ఆరుగురు పద్మ భూషణ్, 58 మంది పద్మశ్రీ అవార్డులను

## ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోంది

### ద్రవ్యోల్బణ మనిషి మోదీ

- ఇంధన ధరల పెంపుపై మండిపడిన కాంగ్రెస్
- ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోందన్న రాహుల్
- ఎక్స్ లో పోస్ట్ లు చేసిన కాంగ్రెస్ నాయకులు


2 లో

ఢిల్లి : ఇంధన ధరల పెంపుపై కాంగ్రెస్ మండిపడింది. ఈ రోజువారీ దోపిడీ వల్ల ఎవరు లబ్ధి పొందుతున్నారని ప్రశ్నించింది. సామాన్య ప్రజల పొదుపును తగలబెట్టడానికి, మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లిందని విమర్శించింది. గత 10 రోజుల్లో ఇంధన ధరలను పెంచడం ఇది నాలుగోసారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశాన్ని దోచుకోవడం వల్ల రైతులు, చిన్న పరిశ్రమలు, సమాజంలోని ప్రతి వర్గం నష్టపోతున్నారని

## హైదరాబాద్ మెట్రోకు భారీ ఊరట.. రూ.13,600 కోట్ల రుణాల రీఫైనాన్స్!

- ఐఆర్ఎఫ్‌సీతో రూ.13,600 కోట్ల భారీ డీల్
- 20 ఏళ్ల పాటు చెల్లింపుల వెసులుబాటు
- ప్రభుత్వానికే మెట్రో 100 శాతం వాటా
- నగరంలో మరింత పెరగనున్న మెట్రో విస్తరణ

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం కుదిరింది. రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేయడానికి ఇండియన్



రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్‌ముందుకు వచ్చింది. ఈ మేరకు ఢిల్లీలో ఇరు సంస్థల ఉన్నతాధికారులు అధికారికంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

### 20 ఏళ్ల పాటు ఊరట

ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సమక్షంలో ఈ డీల్ ఖరారైంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం రాబోయే 20 ఏళ్ల కాలపరిమితితో, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ రుణాన్ని చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. దీనివల్ల హైదరాబాద్ మెట్రోపై ఉన్న తక్షణ ఆర్థిక భారం తగ్గనుంది. మిగతా..2లో

## నారా లోకేష్ ను పదవి నుంచి తొలగించండి


2

- ప్రభుత్వం నిర్వహించింది మెగా డీఎస్సీనా లేక మోసం చేసిన డీఎస్సీనా అని జగన్ ప్రశ్న
- డేటీ లీక్ చేసి, మెరిట్ లిస్టులను మాయం చేస్తూ ద్రోహం చేశారని మండిపాటు
- అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంకు ఎలా వచ్చిందో చెప్పాలని డిమాండ్

## రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలగొద్దు.!

- కృష్ణా జలాలపై తెలంగాణ-కర్ణాటక కీలక భేటీ
- సచివాలయంలో ఇరు రాష్ట్రాల మంత్రుల సమాలోచనలు
- సాగు, తాగునీటి ప్రాజెక్టులపై కూలంకష చర్చలు.. సమన్యాయమే లక్ష్యం.



హైదరాబాద్ మే 25 (వార్త నిర్భయం) : తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వినియోగం, తాగునీటి అవసరాలపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. కర్ణాటక మైనర్ ఇరిగేషన్, సైన్స్ & టెక్నాలజీ శాఖ మంత్రి బోసు రాజు నేతృత్వంలోని బృందం తెలంగాణ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రయోజనాలే ప్రధానం: తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు ఏమాత్రం భంగం కలగకుండా ప్రాజెక్టుల రూపకల్పన ఉండాలని మంత్రులు స్పష్టం చేశారు.

### బ్యారేజ్‌పై చర్చ

కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణంపై సాంకేతిక అంశాలను ఇరు రాష్ట్రాల అధికారులు విస్తృతంగా చర్చించారు.

సమన్యాయ వినియోగం కృష్ణా జలాల సమన్యాయ వినియోగంపై రాష్ట్ర హక్కులను కాపాడుకుంటూ, తెలంగాణ సాగునీటి హక్కులు, భవిష్యత్ అవసరాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

శాశ్వత పరిష్కారం:

అంతర్ రాష్ట్ర సమన్వయంతోనే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, తెలంగాణ రైతాంగం సాగునీటి అవసరాలకు చర్చల్లో పూర్తి ప్రాధాన్యత ఇచ్చామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. పరస్పర అవగాహనతోనే కృష్ణా జలాల వినియోగం సాధ్యమవుతుందని, రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలపై కలిసికట్టుగా ముందుకు వెళ్తామని ఇరు రాష్ట్రాల మంత్రులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి, రాయచూరు లోకసభ సభ్యులు జి. కుమార్ నాయక్, నాగర్ కర్నూల్ లోకసభ సభ్యులు మల్లు రవి, రాయచూరు రూరల్ ఎమ్మెల్యే బసవన్న గౌడ, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మేఘారెడ్డి, రాజేష్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, వంశీ కృష్ణ, నీటిపారుదల కార్యదర్శి ఇ. శ్రీధర్, సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, ఇ.ఎన్.సి రమేశ్ బాబు, కర్ణాటక మైనర్ ఇరిగేషన్ కార్యదర్శి బి.కె. పవిత్ర పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలపై రాజమండ్రిలో పవన్ సమీక్ష


2లో..

- రూ. 8,600 కోట్ల పనులకు డీపీఆర్‌లు సిద్ధం కాకపోవడంపై అసహనం
- గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ అసంతృప్తి
- వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో ముఖ్యమంత్రికి వివరించాలని ఆదేశం

## మొదటి పేజి తరువాయి

## గోదావరి పుష్కరాలపై రాజమండ్రిలో పవన్ సమీక్ష

అమరావతి : రాజమండ్రి కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన 2027 గోదావరి పుష్కరాల సన్నద్ధత సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే ఈ మహత్తర ఆధ్యాత్మిక వేడుకకు ఇప్పటివరకు సరైన సన్నద్ధత కనిపించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.8,600 కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన పనులకు ఇప్పటికీ డీపీఆర్‌లు సిద్ధం కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కాగితాలపై ప్రణాళికలు కాకుండా క్షేత్ర స్థాయిలో పనులు కనిపించాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో సీఎం చంద్రబాబుకు వివరించాలని అధికారులను ఆదేశించారు. సరైన ప్రణాళిక లేకుండా ఒకే ఏడాదిలో 7 వేల పనులు హడావుడిగా చేస్తే నాణ్యత దెబ్బతింటుందని పవన్ హెచ్చరించారు. "పాడైపోయిన సిమెంట్‌తో పనులు చేసి ప్రమాదాలు జరిగితే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది, స్పష్టమైన డేటా లేకుండా అడిగితే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వదు" అని స్పష్టం చేశారు. గత పుష్కరాల తొక్కిసలాట ఘటనలు పునరావృతం కాకుండా, ఆరు జిల్లాల్లోని 274 పంచాయతీల వరకు ఏర్పాట్లు విస్తరించాలని, గోదావరి కాలుష్య నివారణకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ అంశాన్ని త్వరలోనే కేబినెట్‌లో చర్చిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, పుష్కరాల నిధుల సమీకరణలో పవన్ కల్యాణ్ ఆశాకిరణంలా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పద్మ పురస్కారాల ప్రదానం- ధర్మేంద్ర తరపున పద్మ విభూషణ్ అందుకున్న హేమమాలిని

రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. బాలీవుడ్‌కు విశేష సేవలందించిన సినీ నటుడు ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించగా, ఆయన భార్య హేమమాలినీ రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. కళల విభాగంలో ఎన్. రాజమ్ పద్మభూషణ్ పౌర పురస్కారాన్ని అందుకున్నారు. మహిళా క్రికెటర్ హర్మన్ ప్రీత్ కౌర్ పద్మ శ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.

## ఎబోలా ముప్పు.. ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించిన కేంద్రం

ఎబోలా కేసులు అధికంగా ఉన్న డీఆర్‌సీ, ఉగాండా, దక్షిణ సుడాన్‌కు వెళ్లవద్దని కేంద్రం ఇప్పటికే భారతీయులకు సూచించింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టుల్లో నిఘాను కట్టుదిట్టం చేశారు. లెబోరేటరీలు, క్వారంటైన్ వసతులను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు, ఆఫ్రికాలో ఇప్పటివరకూ 900లకు పైగా ఎబోలా అనుమానిత కేసులు వెలుగు చూశాయని డబ్ల్యూహెచ్‌ఓ తాజాగా వెల్లడించింది. 101 కేసుల్లో ఇప్పటికే వ్యాధి నిర్ధారణ అయ్యిందని వెల్లడించింది. ఇక యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రకారం, ఎబోలా వ్యాప్తి ఎక్కువగా ఉన్న డీఆర్‌సీ దేశంలో 904 అనుమానిత కేసులు వెలుగులోకి రాగా 101 మంది రోగుల్లో ఎబోలా వ్యాధి నిర్ధారణ అయ్యింది. ఇప్పటికే 119 మంది ఎబోలా వల్లే మరణించినట్టు అనుమానాలు ఉన్నాయి. మరో 10 కేసుల్లో ఎబోలా వల్లే మరణాలు సంభవించిందని కూడా పరీక్షల్లో తేలింది. మే 24 వరకూ ఉన్న వివరాల ప్రకారం, ఉగాండాలో 5 నిర్ధారిత కేసులు, ఒక ఎబోలా మరణం వెలుగులోకి వచ్చింది. ఆఫ్రికా దేశాల్లో జాతీయ స్థాయిలో ఎబోలా వ్యాప్తి చెందే రిస్క్ ఎక్కువగా ఉందని డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది. ప్రపంచస్థాయి వ్యాప్తి ముప్పు కొంత తక్కువగా ఉందని పేర్కొంది.

## సుప్రీంకోర్టులో నేషనల్ హైవేస్ అథారిటీకి గట్టి ఎదురుదెబ్బ!

యాదాద్రి - వరంగల్ నేషనల్ హైవే భూసేకరణ వివాదంలో భూ యజమానులకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో హైకోర్టు ఆదేశాలు యథాతథంగా సుప్రీంకోర్టు ఉంచినట్లు అయింది. దాంతో రైతులకు భారీ ఉపశమనం కలిగినట్లు అయింది. అలాగే అధికారులు పెంచిన నష్టపరిహార మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని రైతులకు వెల్లడించింది. నగదు విత్‌డ్రా చేసుకుంటే తర్వాత రికవరీ కష్టమన్న ఎన్‌హెచ్‌ఏఐ వాదనను ఈ కేసు విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. కేవలం ఆర్థిక భారాన్ని సాకుగా చూపి భూ బాధితులకు అందాల్సిన న్యాయమైన పరిహారాన్ని ఆపలేరని స్పష్టం చేసింది. కోర్టు విధించిన షరతులకు లోబడి పెరిగిన పరిహారం మొత్తాన్ని తెలంగాణ భూయజమానులు విత్‌డ్రా చేసుకోనున్నారు.

## కూకట్‌పల్లి బీఆర్‌ఎస్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్..

హైదరాబాద్ : కూకట్‌పల్లి నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్)పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు నమోదు చేయిస్తున్న దొంగ, డూప్లికేట్ ఓట్ల పట్ల బీఆర్‌ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్క ఓటరును కోల్పోకుండా క్షేత్రస్థాయిలో పక్కాగా పనిచేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్‌ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే హైదరాబాద్ నగరంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు నిరంతరం తాగునీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో తెలంగాణకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని, అదే రీతిలో నగరానికి నిరంతర మంచి నీరు అందించేది కూడా కేసీఆరేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మార్కు పరిపాలనపై పూర్తి అవగాహన ఉండబట్టే, నగర ప్రజలు గత ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వలేదని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, ప్రభుత్వ భవనాలను ఇప్పుడు కాంగ్రెస్ నేతలు ఓపెన్ చేస్తూ... తామే కట్టామంటూ అబద్ధాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో తాము కేవలం అభివృద్ధిపైనే దృష్టి పెట్టామని, అయితే ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి తగిన ప్రాధాన్యత, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## హైదరాబాద్ మెట్రోకు భారీ ఊరట.. రూ.13,600 కోట్ల రుణాల రీఫైనాన్స్!

### ప్రభుత్వానికే 100 శాతం వాటా

ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు కీలక విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో 100 శాతం యాజమాన్య వాటా పూర్తిగా ప్రభుత్వానికే బదిలీ అయినట్లు స్పష్టం చేశారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

### కనెక్టివిటీ పెంచడమే లక్ష్యం

దేశ ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ నగరం కీలక ఇంజిన్‌లా మారుతోందని సీఎస్ పేర్కొన్నారు. మెట్రో రైలు కనెక్టివిటీని మరింత విస్తరించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలావరకు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రీఫైనాన్స్ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఐఆర్‌ఎఫ్‌సీ, ఎల్‌అండ్‌టీ, హెచ్‌ఎంఆర్‌ఎల్ బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఒకే వైద్య కళాశాల నుంచి 8 మందికి పద్మశ్రీలు - జీఎంసీ అరుదైన రికార్డు

80 ఏళ్ల చరిత్రలో అపూర్వ రికార్డు - గుంటూరు వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల ఘనత

8 పద్మశ్రీ అవార్డులు - ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న పూర్వ విద్యార్థులు

ఒకే కుటుంబంలో ఇద్దరు ముగ్గురు ఐఏఎస్‌లు సాధించడం, ఒకే గ్రామం నుంచి వంద మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం చూస్తుంటాం. కానీ ఒకే వైద్య కళాశాలకు చెందిన ఎనిమిది మంది పూర్వ విద్యార్థులు దేశ నాలుగో అత్యున్నత పురస్కారం 'పద్మశ్రీ' అందుకోవడం అరుదైన విషయం. ఆ ఘనత గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల సొంతం చేసుకుంది. 80 ఏళ్ల చరిత్ర - మేధావులకు పుట్టినిల్లు: 1946లో ఏర్పాటైన గుంటూరు వైద్య విద్యాలయం గడిచిన 80 ఏళ్లలో అనేక మంది వైద్య, వైజ్ఞానిక నిపుణులను తీర్చిదిద్దింది. ఇక్కడ విద్యనభ్యసించిన వారు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నారు. వీరిలో ఎనిమిది మంది పూర్వ విద్యార్థులు పద్మశ్రీ పురస్కారాలు పొంది కళాశాల కీర్తిని ఇనుమడింపజేశారు. వారు డా. సీఎం. హబీబుల్లా, డా. బీ. సోమరాజు, డా. జీఎన్. రావు, డా. వై. నాయుడమ్మ, డా. డీ. ప్రసాదరావు, డా. ఎల్ . నరేంద్రనాథ్, డా. ఎం. గోపీచంద్, డా. ఎ. గోపాలకృష్ణ గోఖలే ఉన్నారు.

పద్మశ్రీలు పొందిన ప్రముఖుల వివరాలు:

డా. సీఎం. హబీబుల్లా - గ్యాస్ట్రోఎంటరాలజీ, స్టెమ్‌సెల్ పరిశోధన: హైదరాబాద్‌లోని డెక్కన్ కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో లివర్ రీసెర్చ్ అండ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ డైరెక్టర్‌గా, రాష్ట్ర వైద్య విద్య డైరెక్టర్‌గా సేవలందించారు. 1997లో నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫెలోగా ఎంపికయ్యారు. అనేక పరిశోధన పత్రాలు ప్రచురించారు. 1997లో ఖ్వారిజ్మి ఇంటర్నేషనల్ అవార్డు, 2001లో పద్మశ్రీ పొందారు. 2010 జులై 10న కన్నుమూశారు. డా. బీ. సోమరాజు - కార్డియాలజీ: నిమ్స్‌లో కార్డియాలజీ విభాగాధిపతిగా, డీన్‌గా పనిచేశారు. కేర్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్. అనేక వైద్య పరిశోధనా వ్యాసాలు రాశారు. 1998లో డా. ఏపీజే. అబ్దుల్ కలామ్‌తో కలిసి తక్కువ ఖర్చుతో కూడిన కలాం-రాజు కరోనరీ స్టెంట్ ను అభివృద్ధి చేశారు. 2001లో పద్మశ్రీ అందుకున్నారు. డా. వై. నాయుడమ్మ - పీడియాట్రిక్ సర్జరీ: యార్లగడ్డ నాయుడమ్మ ప్రముఖ పసిపిల్లల శస్త్రచికిత్స నిపుణులు. గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతిగా పనిచేశారు. తల, ఛాతీ, ఉదరం, పెల్విస్ భాగాల్లో కలిసిన ఐదు జంటల సయామీస్ కవలలను విజయవంతంగా వేరు చేసిన ఏకైక భారతీయ వైద్యుడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పారు. 2016లో పద్మశ్రీ పొందారు.

## జెన్-జీ కలల సాకారం... సీఎం చంద్రబాబు సమక్షంలో మెటా, అమెజాన్‌తో ఒప్పందాలు

ఈ లక్ష్య సాధనకు మార్గం సుగమం చేస్తాయి. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తాం" అని తెలిపారు. జెన్-జీ, జెన్-ఆల్ఫా తరం యువత కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందని ఆయన ఉద్ఘాటించారు.

### కొత్త కార్యక్రమాలు, పార్కులకు శ్రీకారం

ఈ సమ్మిట్‌లో భాగంగా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఊతమిచ్చే పలు కీలక కార్యక్రమాలను సీఎం ప్రారంభించారు. రూ.200 కోట్ల వ్యయంతో "ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్"ను, రూ.300 కోట్లతో "ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్స్ ఎంట్రప్రెన్యూర్ ప్రోగ్రామ్" ను ప్రారంభించారు. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా 38 ఎంఎస్ఎంఈ పారిశ్రామిక పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. "ప్రతీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం. ఇప్పటికే 100 పార్కుల పనులు మొదలయ్యాయి. ఇవాళ మరో 38 పార్కులకు శంకుస్థాపన చేశాం. జూలై నాటికి మిగిలిన వాటిని కూడా పూర్తి చేసి, అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు భూములిచ్చిన రైతులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని చంద్రబాబు అన్నారు. 'సైనింగ్-గ్రౌండింగ్-ఓపెనింగ్' తమ ప్రభుత్వ విధానమని, ఒప్పందాలు చేసుకోవడమే కాదు, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసి, పరిశ్రమలను ప్రారంభించే వరకు నిరంతరాయంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

### ఎంఎస్ఎంఈలకు అండగా ప్రభుత్వం

వ్యవసాయం తర్వాత అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని, ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. "భారీ పరిశ్రమలు దేశానికి ప్రతిష్ఠ తెస్తే, ఎంఎస్ఎంఈలు లక్షలాది మందికి జీవనోపాధినిస్తాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.558 కోట్ల ప్రోత్సాహకాలను ఇప్పటికే అందించాం. ఏపీఐఐసీలో పరిశ్రమలు స్థాపించే ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. త్వరలో 5 లక్షల మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం" అని ప్రకటించారు.

### 100 యూనికార్న్ కంపెనీలే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తన ఆశయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఏపీ నుంచి 100 యూనికార్న్ కంపెనీలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాం. ప్రధాని మోదీ ఇచ్చిన 'చిప్ టు షిప్' నినాదాన్ని నిజం చేసేలా తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాం. విశాఖ, అమరావతి, తిరుపతిలను ఆర్థిక జోన్లుగా అభివృద్ధి చేస్తూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నాం," అని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, డీప్ టెక్ స్టార్టప్‌ల కోసం రూ.20 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసేందుకు సిడ్బీ (రా×ఐదీ×)తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అంతకుముందు, విజయవాడలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికను సీఎం ప్రారంభించారు. ఈ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు రూపొందించిన ఉత్పత్తులను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సహా పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ను పదవి నుంచి తొలగించండి

### మొదటి పేజి తరువాయి

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించింది మెగా డీఎస్సీనా లేక నిరుద్యోగులను మోసం చేసిన దగా డీఎస్సీనా అని వైసీపీ అధినేత జగన్ నిలదీశారు. తమ హయాంలో ఇచ్చిన డీఎస్సీని రద్దు చేసి, కావాలనే ఆలస్యం చేస్తూ కొత్త నోటిఫికేషన్‌తో పబ్లిసిటీ చేసుకున్నారని విమర్శించారు. తీరా చూస్తే పేపర్లు లీక్ చేసి, డేటా డిలీట్ చేసి, మెరిట్ లిస్టులను మాయం చేస్తూ అభ్యర్థులకు పెద్ద ద్రోహం చేశారని మండిపడ్డారు. ఈ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఈ లీకులపై సీబీఐ చేత విచారణ జరిపించాలని జగన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. పరీక్ష నిర్వహణలో చురుగ్గా పాల్గొన్న ఒక ఎస్ సీఈఆర్టీ అవుట్



సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంకు ఎలా వచ్చిందో సమాధానం చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఆ వివరాలను డేటాబేస్ నుంచి ఎందుకు డిలీట్ చేశారో, మెరిట్ లిస్టులను ఎందుకు దాచారో, టాపర్ వివరాలను ఎందుకు తొలగించారో స్పష్టం చేయాలన్నారు. కేవలం సెలెక్ట్ అయిన వారికి మాత్రమే నేరుగా మెసేజ్‌లు పంపి, కలెక్టర్ ఆఫీసుల్లో సెలక్షన్ లిస్టులు పెట్టకపోవడం వెనుక పెద్ద మతలబు ఉందన్నారు. డీఎస్సీలో 'స్పోర్ట్స్ కోటా' పోస్టులను ఒక్కొక్కటి రూ.15 లక్షలకు అధికార పార్టీ నాయకుడే ఇంటికి పిలిచి బేరసారాలు సాగించారని ఆరోపించారు. క్రీడా మైదానంలో అడుగుపెట్టని వారికి కూడా ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చి ఉద్యోగాలు అమ్ముకున్నారని, ఇది రిక్రూట్‌మెంటా లేక వేలం పాటా అని ధ్వజమెత్తారు. టెట్ కన్వీనర్‌గా ఉన్న అధికారే డీఎస్సీ పరీక్షకూ కన్వీనర్‌గా ఉన్నప్పటికీ... ఉన్నపళంగా ఆయన్ను తొలగించి జాయింట్ డైరెక్టర్‌ను కన్వీనర్‌గా ఎందుకు మార్చాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఈ మెగా అవినీతిపై చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే లోకేష్‌ను పదవి నుంచి తప్పించి, సీబీఐ దర్యాప్తు కోరి ప్రతిభ గల అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తాం

### మొదటి పేజి తరువాయి

అంబానీ, అదానీ చేసే పెట్రోల్ వ్యాపారం మహిళలు కూడా చేయాలనే బంక్‌లు పెట్టించామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, బ్యాంక్ లోన్ల చెల్లింపులో నిర్మల్ జిల్లా మహిళా సంఘాలు మొదటి స్థానంలో ఉన్నాయని ప్రత్యేకంగా అభినందించారు. బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని, మహిళా సంఘాల ఉత్పత్తుల కోసం గోడౌన్‌లకు స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళ దగ్గర నుంచే మిల్లర్లు వడ్లు తీసుకెళ్లేలా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటేనే : మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహిళా శక్తి సూపర్ బజార్‌లో మహిళలు పెట్టుబడి పెట్టాలని కోరారు. నాణ్యమైన ఉత్పత్తులకు మహిళా శక్తి సూపర్ బజార్‌లు చిరునామాగా మార్చండని తెలిపారు. సొంత చెల్లినే ఇంట్లో నుంచి వెళ్లగొడుతున్నారని, తాము మహిళలను ఆడపడుచుగా భావించి చీరలు పంచుతున్నామని, ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ప్రజా ప్రభుత్వం కలకాలం ఉంటుందని వివరించారు. మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన : రాష్ట్రవ్యాప్తంగా 8వేల మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమాన్ని సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. వర్చువల్‌గాస్వయం సహాయక సంఘాల మహిళలు, కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. "మహిళా సంఘాలు ఉత్పత్తుల గోడౌన్‌లకు స్థలాలు ఇస్తాం. బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించి మహిళలతో రైస్ మిల్లులు పెట్టించే బాధ్యత తీసుకుంటాం. మహిళా సంఘాలు రైస్ మిల్లులు, గొడౌన్లు పెట్టుకోవడానికి ప్రభుత్వం సహకారం అందిస్తుంది. దళారులు, వ్యాపారులు రైతులను మోసం చేస్తున్నారని గుర్తించి ఇకపై మహిళా సంఘాల వద్దే వడ్లు భద్రపరుస్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాం ఇవ్వడం కొంతమందికి నచ్చలేదు. మహిళలను బస్సులకు యజమానులు చేశాం. అంబానీ, అదానీ చేసే పెట్రోల్ వ్యాపారం మహిళలు కూడా చేయాలనే బంక్‌లు పెట్టించాం. మహిళా సంఘాలకు



వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తాం. మహిళా శక్తి సూపర్ బజార్‌లో మహిళలు పెట్టుబడి పెట్టండి. నాణ్యమైన ఉత్పత్తులకు మహిళా శక్తి సూపర్ బజార్‌లు చిరునామాగా మార్చండి. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఈ ప్రభుత్వం కలకాలం ఉంటుంది"

## నీది మిషన్ మోడ్ కాదు.. కమీషన్ మోడ్: రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు

### మొదటి పేజి తరువాయి



ఆయన ఘాటు విమర్శలు చేశారు. రైతులకు సాగునీరు, కరెంట్, యూరియా అందించడం దగ్గరి నుంచి పండిన పంటను సేకరించే వరకు ప్రభుత్వం ప్రతి దశలోనూ పూర్తిగా ఫెయిల్ అయ్యిందని హరీశ్ రావు విమర్శించారు. రోహిణి కార్తె ప్రవేశించినా సరే, ఇప్పటికీ ధాన్యం కల్లాల్లోనే ఉండిపోవడం, రైతులు ఎండనక వాననక అరిగోస పడటం రాష్ట్ర చరిత్రలో ముందెన్నడూ చూడలేదన్నారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "మొన్నేమో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని చెప్పి, ఇప్పుడు కేవలం 70 లక్షల మెట్రిక్ టన్నులే కొంటాం అనడం ఎంతవరకు సబబు? రాష్ట్రంలో కోటి మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తే.. మిగిలిన 30 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతులు ఏం చేసుకోవాలి?" అని ప్రశ్నించారు. కేంద్రంపై నెపం నెట్టడం ఆపి, వారి మెడలు వంచైనా సరే ధాన్యం సేకరించాలని డిమాండ్ చేశారు. "తాలు పెడితే తోలు తీస్తా" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో సిద్దిపేట నియోజకవర్గంలోనే క్వింటాల్‌కు ఏకంగా 5 కిలోల చొప్పున తరుగు తీస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని, ఈ జాప్యం వల్ల వరి కుప్పలపైనే గుండెలు బాదుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ధాన్యాన్ని 'మిషన్ మోడ్'లో కొంటున్నామనే సీఎం వ్యాఖ్యలను తిప్పికొడుతూ.. ఇది మిషన్ మోడ్ కాదు, పూర్తిగా 'కమీషన్ మోడ్' అని ఆరోపించారు. నిన్న జరిగిన కేబినెట్ మీటింగ్‌లో ధాన్యం కొనుగోలుపై స్పష్టమైన నిర్ణయం వస్తుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. 45 రోజుల్లో రైతుబంధు నిధులు వేస్తామని దేవుడి మీద ఒట్టు వేసి, 60 రోజులు గడిచినా వేయకుండా మాట తప్పారని, రేవంత్ రెడ్డి కేవలం ఒక "పేపర్ టైగర్" మాత్రమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి తన ఢిల్లీ ట్రిప్పులను పక్కనబెట్టి, కల్లాల్లో ఉన్న వడ్లను తరలించడానికి లారీల ట్రిప్పులను పెంచాలని హితవు పలికారు. రాజకీయ విమర్శలు పక్కనబెట్టి రైతుల సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలు చూపాలని హరీశ్ రావు హెచ్చరించారు. ఒకటి రెండు రోజుల్లో కొనుగోళ్లలో మార్పు రాకపోతే, స్వయంగా తానే సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట నిరవధిక ధర్నాకు దిగుతానని స్పష్టం చేశారు. అలాగే వేలాది మంది రైతులతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లను దిగ్బంధిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు.

## ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోంది

### మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం పౌరుల జేబులను "నిశ్శబ్దంగా దోచుకుంటోంది" కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఎన్నికల సమయంలో ఇంధన ధరలను అదుపులో ఉంచినప్పటికీ, ఇప్పుడు వాటిని విడతల వారీగా పెంచుతున్నారని, ఇకపై అవి మరింత పెరుగుతూనే ఉంటాయని ఆయన ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని 'ద్రవ్యోల్బణ మనిషి మోదీ' అని అభివర్ణిస్తూ, రానున్న 'ఆర్థిక తుపాను' గురించి తాను గతంలోనే హెచ్చరించానని, అయితే ఆ సమయంలో ప్రధానమంత్రి ఎన్నికల ప్రచారంపైనే దృష్టి సారించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఈ పెరుగుదల ధోరణి ఇలాగే కొనసాగుతుందని రాహుల్ గాంధీ అన్నారు. "ద్రవ్యోల్బణ సూత్రధారి మోదీ మళ్లీ ఆయన పనితనం చూపించారు. మీ జేబును నిశ్శబ్దంగా దోచుకునేలా పెట్రోల్, డీజిల్ ధరలను విడతల వారీగా పెంచుతున్నారు. కానీ మోదీ ఆ సమయంలో ఎన్నికలతో బిజీగా ఉన్నారు. ఎన్నికలు ముగియగానే, పెట్రోల్-డీజిల్ ధరను రూ.8 పెంచారు. ఈ పెరుగుదల ఇలాగే కొనసాగుతుంది. ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం, మిగతా సమయంలో ప్రజల జేబులకు చిల్లు పెట్టడమే ద్రవ్యోల్బణ మానవుడు మోదీ చేసే ఏకైక పని"

### రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకుడు

### 'ఇంధన దోపిడీ ఇంకా ముగియలేదు'

ఇంధన ధరల పెరుగుదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా స్పందించారు. ఇంధన దోపిడీ ఇంకా ముగియలేదని ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 2004, 2014 మధ్య యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు 175.34 శాతం





పెరిగాయని ఖర్గే వెల్లడించారు. కానీ 2014లో లీటర్ పెట్రోల్ రూ.71.41 మాత్రమే అన్నారు. అదే మోదీ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు, ఒక్క సెంట్ కూడా పెరగలేదన్నారు. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం 2014 నుంచి ఇప్పటి వరకు పెట్రోల్ ధరను 43.01 శాతం పెంచిందన్నారు.

### 67.87 శాతానికి పెరుగుదల

డీజిల్ ధరలను లీటరుకు 56.71 నుంచి 95.20 రూపాయలకు పెంచిందని ఖర్గే విమర్శించారు. ఇది 67.87 శాతం పెరుగుదల అని ఖర్గే చెప్పారు. మోదీ ప్రభుత్వం గత 12 ఏళ్లలో ప్రజల నుంచి 43 లక్షల కోట్లను లూటీ చేసిందని అయన దుయ్యబట్టారు. అంటే రోజూ 1,000 కోట్ల రూపాయల చొప్పున దోపిడీ చేసిందని ఆరోపించారు. ప్రజల కంటే లాభాలకే ప్రాధాన్యత ఇవ్వడం బీజేపీ డీఎన్ఏలోనే ఉందని విమర్శించారు. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్‌పై మరో దెబ్బ లాంటిదని పేర్కొన్నారు. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ వల్ల నష్టపోతోందని ఖర్గే పేర్కొన్నారు. "గత 12 ఏళ్లలో ప్రభుత్వం రూ. 42 లక్షల కోట్లు దోచుకుంది. ఇది రోజుకు దాదాపు రూ.1,000కి సమానం. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్‌లకు మరో దెబ్బ. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి అంశంపై ప్రభావాన్ని చూపుతుంది. రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ భారాన్ని మోస్తుంది" అని ఖర్గే అన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలగొద్దు.!

**కృష్ణా జలాలపై తెలంగాణ-కర్ణాటక కీలక భేటీ**
**సచివాలయంలో ఇరు రాష్ట్రాల మంత్రుల సమాలోచనలు**
**సాగు, తాగునీటి ప్రాజెక్టులపై కూలంకష చర్చలు.. సమన్యాయమే లక్ష్యం.**



హైదరాబాద్ మే 25 (వార్త నిర్భయం)

తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వినియోగం, తాగునీటి అవసరాలపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. కర్ణాటక మైనర్ ఇరిగేషన్, సైన్స్ ఉ టెక్నాలజీ శాఖ మంత్రి బోసు రాజు నేతృత్వంలోని బృందం తెలంగాణ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రయోజనాలే ప్రధానం: తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు ఏమాత్రం భంగం కలగకుండా ప్రాజెక్టుల రూపకల్పన ఉండాలని మంత్రులు స్పష్టం చేశారు. బ్యారేజ్‌పై చర్చ కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణంపై సాంకేతిక అంశాలను ఇరు రాష్ట్రాల అధికారులు విస్తృతంగా చర్చించారు. సమన్యాయ వినియోగం కృష్ణా జలాల సమన్యాయ వినియోగంపై రాష్ట్ర హక్కులను కాపాడుకుంటూ, తెలంగాణ సాగునీటి హక్కులు, భవిష్యత్ అవసరాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. శాశ్వత పరిష్కారం: అంతర్ రాష్ట్ర సమన్వయంతోనే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, తెలంగాణ రైతాంగం సాగునీటి అవసరాలకు చర్చల్లో పూర్తి ప్రాధాన్యత ఇచ్చామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. పరస్పర అవగాహనతోనే కృష్ణా జలాల వినియోగం సాధ్యమవుతుందని, రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలపై కలిసికట్టుగా ముందుకు వెళ్తామని ఇరు రాష్ట్రాల మంత్రులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి, రాయచూరు లోకసభ సభ్యులు జి. కుమార్ నాయక్, నాగర్ కర్నూల్ లోకసభ సభ్యులు మల్లు రవి, రాయచూరు రూరల్ ఎమ్మెల్యే బసవన్న గౌడ, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మేఘారెడ్డి, రాజేష్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, వంశీ కృష్ణ, నీటిపారుదల కార్యదర్శి ఇ. శ్రీధర్, సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, ఇ.ఎన్.సి రమేశ్ బాబు, కర్ణాటక మైనర్ ఇరిగేషన్ కార్యదర్శి బి.కె. పవిత్ర పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలతో ప్రజల నడ్డి విరుస్తూ బీజేపీ మోసపూరిత యాత్రలు

**ప్రతి గింజ కేంద్రం కొనాలి.. ఇంధన ధరలు తగ్గించాలి డిమాండ్**
**రైతు వ్యతిరేక విధానాలతో బీజేపీ ప్రజలను మోసం చేస్తోందని ధ్వజం**
**75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం: రాష్ట్ర ప్రభుత్వం.**
**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**



హైదరాబాద్ మే 25 (వార్త నిర్భయం)

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ, ప్రజల అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు "రైతు ఘోస బీజేపీ భరోసా" పేరుతో బస్సు యాత్రలు చేపట్టడం పూర్తిగా రాజకీయ డ్రామా అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.

**"ముందు ఇంధన ధరలు తగ్గించాలి"**

"నిజంగా తెలంగాణ రైతులపై ప్రేమ ఉంటే ముందుగా పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రోజురోజుకు పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో ట్రాక్టర్లు, మోటార్లు, రవాణా ఖర్చులు పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ రైతు సంక్షేమం గురించి మాట్లాడుతున్న బీజేపీ నేతలు ఈ అంశంపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు" అని విమర్శించారు.

**"ధాన్యం కొనుగోలులో కేంద్రం విఫలం"**

తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బాయిల్డ్ రైస్ సాంక్షన్ చేయడంలో, లేవీ రైస్‌కు అనుమతులు ఇవ్వడంలో కేంద్రం సహకరించడం లేదని, తెలంగాణ ప్రభుత్వం మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పదేపదే కోరినా కేంద్రం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 53.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు మాత్రమే అనుమతి ఇచ్చిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. "యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు" రాష్ట్రవ్యాప్తంగా 8,575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, కొనుగోలు కేంద్రాల్లో వేచి ఉన్న 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేగంగా యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచామని, ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో ?8,749 కోట్ల కనీస మద్దతు ధర చెల్లించామని వెల్లడించారు.

**బీజేపీ హామీలు నీటిమూటలే**

"ఎన్నికల సమయంలో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, 60 సంవత్సరాలు దాటిన రైతులకు నెలవారీ పింఛన్లు ఇస్తామని బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. వ్యవసాయ చట్టాల పేరుతో 700 మందికి పైగా రైతుల ప్రాణాలు పోయే పరిస్థితి తీసుకొచ్చిన బీజేపీ ఇప్పుడు రైతులకు భరోసా ఇస్తామని చెప్పడం నమ్మశక్యం కాదు" అని పొన్నం దుయ్యబట్టారు. బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, రైతులకు మాత్రం నయా పైస రుణమాఫీ చేయకపోవడం రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనమని అన్నారు. మొక్కజొన్నకు క్వింటాకు కేవలం ?10 మాత్రమే మీరా పెంచడం సిగ్గుచేటని, దీనిపై కేంద్ర ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతన్నలు బీజేపీ నేతల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గింజను కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేసేలా ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

# మామూలు మ్యాచ్ కాదు.. ట్విస్ట్?ల మీద ట్విస్టులు..

# ఆఖరికి వైడ్ బాల్?తో గెలిచి ఫైనల్?కు వెళ్లిన



రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూ% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూ% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది. 195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ %ూ% జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు. చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది. మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, ఆశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు. దీంతో భారత ఇన్నింగ్స్ సున్నా పరుగులకే ముగిసింది. కేవలం ఒకే ఒక్క పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కూడా సూపర్ ఓవర్ లో తొలి బంతికే యాసిర్ అలీ వికెట్ కోల్పోయింది. అయితే, అదృష్టం బంగ్లాదేశ్ వైపు ఉండటంతో భారత బౌలర్ వేసిన రెండో బంతి వైడ్ అంపైర్ ప్రకటించారు. దీంతో వైడ్ ద్వారా వచ్చిన ఆ ఒక్క పరుగుతో బంగ్లాదేశ్ %ూ% జట్టు ఉత్కంఠభరితమైన ఈ సెమీ-ఫైనల్‌లో విజయం సాధించి నేరుగా ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినా వైభవ్ సూర్యవంశీ (38), ప్రియాన్ష్ ఆర్య (44), జితేష్ (33) బాగా ఆడినా చివరికి సూపర్ ఓవర్‌లో వైడ్ బాల్ రూపంలో వచ్చిన అదృష్టం బంగ్లాదేశ్‌ను గెలిపించింది. మామూలు మ్యాచ్ కాదు.. ట్విస్ట్?ల మీద ట్విస్టులు.. ఆఖరికి వైడ్ బాల్?తో గెలిచి ఫైనల్?కు వెళ్లిన బంగ్లాదేశ్ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూ% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూ% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది. 195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ %ూ% జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు. చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది. మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, ఆశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు. దీంతో భారత ఇన్నింగ్స్ సున్నా పరుగులకే ముగిసింది.

## అప్పుడు 59.. ఇప్పుడు గుండు సున్నా..

## హీరో అనుకుంటే జీరో అయ్యాడేంట్రా.. ఈ తోపు బౌలర్ ఎవరంటే.?




పెర్త్ టెస్ట్ దద్దరిల్లిపోయింది. తొలి రోజు బౌలర్లు ఊచకోత కోశారు. అటు స్టార్క్.. ఇటు బెన్ స్టోక్స్.. విరుచుకుపడ్డారు. ఒకరు ఏడు వికెట్లు తీయగా.. ఇంకొకరు ఐదు వికెట్లు పడగొట్టాడు. మరి ఆ వివరాలు ఏంటో ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా మరి. జట్టుకు ప్రధాన బౌలర్‌గా రాణించాలంటే.. అందరి పని కాదు. ఎంత తోపు బౌలర్ అయినప్పటికీ.. ఎప్పుడోకప్పుడు ఫెయిల్ అవ్వాల్సిందే. సరిగ్గా ఇక్కడొక బౌలర్ కూడా అంతే.! ప్రధాన బౌలర్లలో ఒకరు గాయం కారణంగా వైదొలిగిన ప్లేస్‌లో వచ్చి.. అద్భుతంగా రాణించాడు. ఇప్పుడు మెయిన్ బౌలర్‌గా మారి.. అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. మరి అతడెవరో కాదు.. స్కాట్ బొలాండ్. పెర్త్ వేదికగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మధ్య యాషెస్ సిరీస్ మొదలైంది. ఈ సిరీస్ మొదటి మ్యాచ్‌లో ఆసీస్ పేస్ ద్వయం ప్యాట్ కమిన్స్, జోష్ హెజిల్‌వుడ్ దూరమయ్యారు. ఇక హెజిల్‌వుడ్ స్థానంలో జట్టులోకి వచ్చిన బొలాండ్.. ప్రధాన బౌలర్‌గా తన కోటా మొదలుపెట్టాడు. అయితే ఎప్పటిలానే ఈసారి కూడా అదరగొడతాడని అందరూ అనుకుంటే.. బొక్కబోర్లాపడ్డాడు. 10 ఓవర్లు వేస్తే.. వికెట్ తీయకుండా 62 పరుగులు ఇచ్చాడు. మిగిలిన బౌలర్లు.. మరీ ముఖ్యంగా స్టార్క్.. తన కెరీర్ బెస్ట్ నమోదు చేశాడు. 58 పరుగులిచ్చి 7 వికెట్లు పడగొట్టాడు. ఇదిలా ఉంటే.. యాషెస్ టెస్ట్ మొదటి రోజు ఇంగ్లాండ్ 172 పరుగులకు ఆలౌట్ కాగా.. ఆస్ట్రేలియా 9 వికెట్లు నష్టపోయి 123 పరుగులు చేసింది. అటు ఆస్ట్రేలియా బౌలర్లలో స్టార్క్ ఏడు వికెట్లు పడగొట్టగా.. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టాక్స్ ఐదు వికెట్లు తీశాడు. ఇదిలా ఉంటే.. కమిన్స్, హెజిల్‌వుడ్, స్టార్క్‌లో ఒకరు లేని సమయంలో జట్టులోకి వచ్చే బొలాండ్.. వచ్చిన ప్రతీసారి వికెట్లు పడగొట్టాడు. అలా 24 ఇన్నింగ్స్‌లలో 15.52 యావరేజ్‌తో 59 వికెట్లు పడగొట్టాడు. ఇక కొత్త బంతితో అయితే 4 ఇన్నింగ్స్‌లలో 46 యావరేజ్‌తో 3 వికెట్లు తీశాడు.

## ఇది క్రికెట్ మ్యాచ్ కాదు మామ

## వికెట్ల పండుగ..బౌలర్ల దెబ్బకు బ్యాట్స్‌మెన్ బెంబేలు





సుదీర్ఘకాలంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ పెర్త్ లో ప్రారంభమైంది. మొదటి రోజు ఆటలోనే ఈ మ్యాచ్ అభిమానులను థ్రిల్‌కు గురిచేసింది. ఒకే రోజు ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. ఈ రోజు ఆట మొత్తం ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం నడిచింది. 1: సుదీర్ఘకాలంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ పెర్త్ లో ప్రారంభమైంది. మొదటి రోజు ఆటలోనే ఈ మ్యాచ్ అభిమానులను థ్రిల్‌కు గురిచేసింది. ఒకే రోజు ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. ఈ రోజు ఆట మొత్తం ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం నడిచింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఇంగ్లండ్‌ను కూల్చగా ఆ తర్వాత ఇంగ్లండ్‌కు చెందిన బెన్ స్టోక్స్ ఆస్ట్రేలియాను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 9 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. ఇంగ్లండ్ స్కోరు కంటే ఇంకా 49 పరుగులు వెనుకబడి ఉంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ ఆ నిర్ణయం బెడిసికొట్టింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ మొదటి రోజు, మొదటి ఓవర్ చివరి బంతికే జాక్ క్రాలీని డకౌట్ చేసి ఇంగ్లండ్‌ను దెబ్బ తీశాడు. ఇంగ్లండ్ 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఓలీ పోప్ (46 పరుగులు), హ్యారీ బ్రూక్ (52 పరుగులు) మధ్య 55 పరుగుల భాగస్వామ్యం కొంత ఊరటనిచ్చింది. 5 వికెట్లకు 160 పరుగులు చేసి పటిష్ట స్థితిలో ఉన్న ఇంగ్లండ్, హ్యారీ బ్రూక్ 51 పరుగుల వద్ద ఔట్ అయిన తర్వాత ఒక్కసారిగా కుప్పకూలింది. తరువాత 12 పరుగుల్లోనే మిగిలిన ఐదు వికెట్లు కోల్పోయి, ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 172 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా తరఫున మిచెల్ స్టార్క్ ఒక్కడే 7 వికెట్లు తీసి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు.

## టీమిండియా బౌలర్లకు చుక్కలు చూపించిన

## బంగ్లాదేశ్.. 18 బంతుల్లో 48 రన్స్ చేసిన మెహరూబ్






రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూ% జట్టు టీమిండియా %ూ% ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో దూకుడుగా ఆడి భారత్‌కు 195 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. చివరి వరకు నిలకడగా ఆడిన హబీబుర్ రెహమాన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రాణించగా, ఆఖర్లో వచ్చిన బ్యాట్స్‌మెన్ ఎస్‌ఎం మెహరూబ్ భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. ౖజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూ% జట్టు టీమిండియా %ూ% ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో దూకుడుగా ఆడి భారత్‌కు 195 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. చివరి వరకు నిలకడగా ఆడిన హబీబుర్ రెహమాన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రాణించగా, ఆఖర్లో వచ్చిన బ్యాట్స్‌మెన్ ఎస్‌ఎం మెహరూబ్ భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. ముఖ్యంగా మ్యాచ్ చివరిలో బంగ్లాదేశ్ బ్యాటింగ్ చేసిన తీరుతో భారత శిబిరంలో ఆందోళన మొదలైంది. దోహా వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఇండియా కెప్టెన్ జితేష్ శర్మ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీనితో ఫైనల్లో అడుగుపెట్టాలంటే టీమిండియా ముందు 195 పరుగుల భారీ లక్ష్యం ఉంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ జట్టుకు ఓపెనర్లు హబీబుర్ రెహమాన్ సోహన్, జిషాన్ ఆలం మంచి ఆరంభాన్ని ఇచ్చారు.

# కర్ణాటక నీటిపారుదల మంత్రి బోస్ రాజుతో మంత్రి. వాటికి శ్రీహరి భేటీ

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సమక్షంలో నీటిపారుదల అంశాలపై చర్చ**

**రెండు రాష్ట్రాల మధ్య సాగునీటి ప్రాజెక్టులపై సుహృద్భావ వాతావరణంలో చర్చలు.**



మంత్రి శ్రీహరి చాంబర్లో మర్యాదపూర్వక భేటీ

హైదరాబాద్ మే 25 (వార్త నిర్భయం) కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోస్ రాజు సోమవారం తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే మేఘారెడ్డి కర్ణాటక మంత్రి బోస్ రాజుకు అభినందనలు తెలియజేశారు.అనంతరం రెండు రాష్ట్రాల మధ్య నీటిపారుదల శాఖకు సంబంధించిన పలు కీలక అంశాలపై సుహృద్భావ వాతావరణంలో చర్చించారు. ఉమ్మడి నదీ జలాల వినియోగం, పెండింగ్ ప్రాజెక్టులు, అంతర్రాష్ట్ర సమస్యలపై ఇరువురు మంత్రులు అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సహా సరిహద్దు ప్రాంత రైతులకు మేలు చేసే ప్రాజెక్టులపై ఈ భేటీలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. రెండు రాష్ట్రాల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్లాలని నేతలు అభిప్రాయపడ్డారు

# వినియోగదారుల మన్ననలు పొందాలి





సూర్యాపేట బ్యూరో మే 25 వార్త నిర్భయం

సూర్యాపేట:వినియోగదారుల మన్ననలను పొందాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు రెబల్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పూల సెంటర్ లో సొంత భవనం లోకి మార్చిన సోలాపూర్ సింగ్ మిక్చర్ షాప్ ను ప్రారంభించి మాట్లాడారు యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వశక్తితో వ్యాపార రంగంలో ముందుకు వచ్చి ఆర్థికంగా ఎదగాలని సూచించారు.అనంతరం షాప్ నిర్వాహకులు ఉపేందర్ సింగ్ మాట్లాడుతూ "సోలాపూర్ సింగ్ మిక్చర్" షాప్ ను 1951లో ప్రారంభించామని, గత 75 సంవత్సరాలుగా ఆదరిస్తున్న వినియోగదారులకు ధన్యవాదాలు తెలిపారు.ఇకపై ప్రపంచ వ్యాప్తంగా ఆన్లైన్ పార్సెల్ ద్వారా సోలాపూర్ సింగ్ మిక్చర్ ను తీసుకెళ్లే లక్ష్యంతో కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో, కౌన్సిలర్ గండూరి రమేష్ లక్ష్మీబాయి, అర్చకులు శ్రీనివాస్, మొరిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులను వేధించిన మహిళలకు కోర్టు వినూత్న శిక్ష.

**- చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో ఒక రోజు సామాజిక సేవ చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశం**



హైదరాబాద్, మే 25 ( వార్త నిర్భయం)


చార్మినార్ పరిసర ప్రాంతాల్లో పర్యాటకులను ఇబ్బందులకు గురి చేస్తూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన ఐదుగురు మహిళలకు నాంపల్లి కోర్టు వినూత్న శిక్ష విధించింది. జరిమానాతో పాటు సోమవారం ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో సామాజిక సేవ చేయాలని కోర్టు ఆదేశించింది.పోలీసుల వివరాల ప్రకారం, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అంజు సింగ్, సబి దేవి, మను దేవి, మనీషా, శకుంతల అనే మహిళలు చార్మినార్, మక్కా మసీదు పరిసర ప్రాంతాల్లో పర్యాటకులను అడ్డగించి బలవంతంగా కాగితపు పూలు అమ్ముతున్నట్లు పలువురు ఫిర్యాదు చేశారు. వీరి కారణంగా పాదచారులు, పర్యాటకులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారని పోలీసులు తెలిపారు.దీంతో చార్మినార్ పోలీసులు 66(సీ) సీపీ యాక్ట్‌తో పాటు బీఎన్ఎస్ 292 సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసి, పూర్తి ఆధారాలతో నాంపల్లి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయమూర్తి మహిళలకు జరిమానా విధించడంతో పాటు సామాజిక సేవ చేయాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించారు.పర్యాటకులను వేధించడం, ఫుట్‌పాత్‌లను అక్రమంగా ఆక్రమించడం వంటి చర్యలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చార్మినార్ పోలీసులు హెచ్చరించారు. హైదరాబాద్‌కు వచ్చే దేశీయ, విదేశీ పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# మల్కాజిగిరి బీఆర్ఎస్ మెంబర్‌షిప్ ఇన్‌చార్జ్‌గా నియామకం.

**టీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన నూతన ఇన్‌చార్జ్**

**కేసీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తా.**

**కార్యకర్తల అండతో పార్టీని బలోపేతం చేస్తానని వెల్లడి**



హైదరాబాద్ మే 25 (వార్త నిర్భయం)

మల్కాజిగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ మెంబర్‌షిప్ ఇన్‌చార్జ్‌గా తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు నూతన ఇన్‌చార్జ్.పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తతో కలిసి మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అంకితభావంతో పని చేస్తాను. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలను మరియు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తాను" అని ఆయన పేర్కొన్నారు."నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి అడుగులో బాధ్యతతో ముందుకు సాగుతాను. పార్టీ నాయకత్వం ఆశీస్సులు, కార్యకర్తల అండదండలతో మరింత శక్తివంతంగా ప్రజల మధ్య ఉంటాను" అని స్పష్టం చేశారు.

# వేంకటేశ్వర కాలనీ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం.

**60 లక్షలతో కొత్త యూజీడీ లైన్: పరమేశ్వర్ రెడ్డి చొరవ.**

**హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ సహకారంతో నిధులు మంజూరు.**

**డ్రైనేజీ పూర్తయ్యాక సీసీ రోడ్డు వేస్తామని హామీ.**



హైదరాబాద్ మే 24 (వార్త నిర్భయం) ఉప్పల్ వేంకటేశ్వర కాలనీ వాసులు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. మాస్టర్ షెఫ్ సంతోష్ దాబా వద్ద ఉన్న కాలనీలో వర్షం వస్తే మురుగునీరు రోడ్లపైకి వచ్చి దుర్వాసన, దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సమస్యను కాలనీ వాసులు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన కాలనీలో పర్యటించి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులతో సమన్వయం చేసి రూ.60 లక్షల నిధులు మంజూరు చేయించారు.వేంకటేశ్వర కాలనీ, సూర్యనగర్ కాలనీలో కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభమయ్యాయి.ప్రజా సమస్యలు తెలిసిన వెంటనే పరిష్కరించడమే మా బాధ్యత. రూ.60 లక్షలతో నాణ్యమైన కొత్త యూజీడీ లైన్ వేస్తున్నాం. డ్రైనేజీ పనులు పూర్తి కాగానే తొందరలోనే సీసీ రోడ్డు పనులు కూడా పూర్తి చేస్తాం. ఇకపై మురుగునీరు రోడ్డు మీదకు రాదు" అని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సమస్య పరిష్కరించిన పరమేశ్వర్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరి వేణు, నాయపు వెంకటేష్, కిషోర్, డేవిడ్, అయోధ్య, బిట్ల బాబు, సల్లా ప్రభాకర్ రెడ్డి, కడప నర్సింగ్ ఫరాన్, పవన్, నవీన్, చెన్ రెడ్డి పాపి రెడ్డి, చంద్ర, మంగళ్, సుబ్బారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి డీఎస్ఓ అక్రమాల వల్ల ప్రభుత్వం అప్రతిష్ఠపాలు.

**అవినీతి డీఎస్ఓను కలెక్టర్ వెనుకేసుకురావడంపై ఆరోపణలు.**

**రూ.9 కోట్ల ధాన్యం మాయం కేసులో కస్టోడియన్‌పై చర్యలేవి?**

**ఏసీబీ, విజిలెన్స్ విచారణకు డిమాండ్**

**బీసీ జేఏసీ చైర్మన్ యుగంధర్ గౌడ్.**




హైదరాబాద్ మే 25 (వార్త నిర్భయం) వనపర్తి డీఎస్ఓ కాశీ విశ్వనాథ్ అవినీతి, అక్రమాల వల్ల రాష్ట్ర ప్రభుత్వం అప్రతిష్ఠపాలవుతోందని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ మండిపడ్డారు. సోమవారం బషీర్‌బాగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

**"ధాన్యం కొనుగోళ్లలో పూర్తిగా విఫలం"**

"వనపర్తి జిల్లాలో సివిల్ సప్లయ్ అధికారులు ధాన్యం కొనుగోలులో పూర్తిగా విఫలమయ్యారు. దీనికి ప్రధాన కారణం డీఎస్ఓ కాశీ విశ్వనాథ్. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎక్కడ దించుకోవాలో తెలియని అయోమయ స్థితిలో అధికారులు ఉన్నారు" అని ఆరోపించారు.జిల్లాలో 2.70 లక్షల నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని ముందస్తు నివేదిక ఉన్నా, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయడంలో డీఎస్ఓ నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు.

**"రూ.9 కోట్ల ధాన్యం మాయం'**

"ఇటీవల టాస్క్‌ఫోర్స్ అధికారులు జిల్లాలో రెండు రైస్ మిల్లులపై తనిఖీలు జరపగా రూ.9 కోట్లకు పైగా ధాన్యం మాయమైనట్లు గుర్తించారు. మిల్లులను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు కానీ, అందుకు బాధ్యుడైన కస్టోడియన్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?" అని ప్రశ్నించారు.సీజ్ చేసిన మిల్లులో మిల్లింగ్ ఎలా చేస్తారు? దీనంతటికీ కారణం డీఎస్ఓ కాశీ విశ్వనాథ్. జిల్లాలో జరుగుతున్న అవినీతి, అక్రమాల వెనుక డీఎస్ఓ హస్తం ఉంది. దీనికి ఆధారాలు మా దగ్గర ఉన్నాయి" అని యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు.

**కలెక్టర్ వెనుకేసుకొస్తున్నారు**


"అవినీతిలో కూరుకుపోయిన డీఎస్ఓను జిల్లా కలెక్టర్ ఎందుకు వెనుకేసుకొస్తున్నారో ప్రజలకు అర్థం కావడం లేదు. మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షలో డీఎస్ఓను సస్పెండ్ చేయాలని ఆదేశించినా కలెక్టర్ చర్యలు తీసుకోలేదు" అని ఆరోపించారు.జిల్లాలో ఓ ఉన్నతాధికారి కుటుంబ సభ్యులు అడ్డాకుల టోల్ గేట్ దగ్గర ముడుపులు తీసుకుంటున్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఆయన తెలిపారు.

**"సీఎంకు ఫిర్యాదు చేస్తాం"**

ఏసీబీ, విజిలెన్స్, టాస్క్‌ఫోర్స్ అధికారులు డీఎస్ఓపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీబీఐ, ఏసీబీ, విజిలెన్స్ అధికారులను కలిసి ఆధారాలతో ఫిర్యాదు చేస్తామని, త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి జిల్లా పరిణామాలపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రేనట్ల మల్లేష్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు శ్రీధర్, రఘు పాల్గొన్నారు

# బెలిదే శ్రీనివాసును అత్యధిక ఓట్లతో గెలిపించాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత లక్షాధి**






సూర్యాపేట బ్యూరో మే 25 వార్త నిర్భయం

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పోటీ చేస్తున్న బెలిదే శ్రీనివాసును అత్యధిక ఓట్లతో గెలిపించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రం రవి మహల్ లో బెలిదే శ్రీనివాసులు మద్దతుగా ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో బెలిదె శ్రీనివాసులు యొక్క ఎన్నికల మేనిఫెస్టో ను మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పేద మధ్యతరగతి , ఆర్యవైశ్యుల కోసం , విద్యార్థులు, మహిళల కోసం అనేక పథకాలు ప్రకటించారని అన్నారు. ఈ మేనిఫెస్టో అమలు కావడానికి బెలిదె శ్రీనివాసులు కు ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్వంత స్థలం వున్న ఆర్యవైశ్యులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బెలిదె శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి కట్టుబడి వున్నానని తెలిపారు. సూర్యాపేట పట్టణంలో ఆర్యవైశ్యుల కోసం కర్మకాండ భవనం నిర్మాణం, అంబులెన్స్ సౌకర్యం, పేద కుటుంబాల వివాహాలకు సహాయం, ఉచిత ఫ్రీజర్ బాక్స్, మహిళలకు బోటిక్, కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.పేద విద్యార్థులకు విద్యా సహాయం, ప్రతిభ కనబరిచిన వారికి సన్మానం, వ్యాపారులకు రుణ సదుపాయం, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల బరిలో నిలిచిన మిట్టపల్లి రమేష్ స్నేహ పూర్వక పోటిలో భాగంగా బెలిదె శ్రీనివాసులు కు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల సత్యనారాయణ, మొరిశెట్టి కోటేశ్వరరావు, మిట్టపల్లి రమేష్, ఉప్పల శ్రవణ్, రాచకొండ శ్రీనివాస్, చల్లా లక్ష్మి ప్రసాద్, బిక్కుమల్ల కృష్ణ, గుండా వెంకన్న, బొల్లం సురేష్, బోనగిరి కృష్ణ, సోమ వెంకన్న, సోమ ప్రవీణ్ కుమార్, కర్నాటి సురేందర్, ఈగ వెంకటేశ్వర్లు, పోలా రాధాకృష్ణ, కందిబండ ఉమ మహేశ్వరరావు, పెద్దసంఖ్యలో వ్యాపారులు, మహిళలు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా






సూర్యాపేట బ్యూరో మే 25 వార్త నిర్భయం

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని స్లమ్ స్థాయి సమాఖ్యలు మరియు పట్టణ సమాఖ్యల సర్వసభ సమావేశాలు మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించబడినవి.ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత, మెప్మా పథక సంచాలకులు హనుమంత రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్, పట్టణ కోఆర్డినేటర్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, రిసోర్స్ పర్సన్లు మరియు మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత మరియు ఆర్థిక భద్రత లక్ష్యంగా "ఇందిరా మహిళా శక్తి" పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.మహిళా సంఘాలలో లేని పేద మరియు నిరుపేద మహిళలను గుర్తించి కొత్తగా పొదుపు సంఘాలు ఏర్పాటు చేయడం, వారికి బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవనోపాధులను



మెరుగుపరచే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.అలాగే స్లమ్ స్థాయి సమాఖ్యలు, పట్టణ సమాఖ్యలు, స్త్రీ నిధి వడ్డీ లేని రుణాలు మరియు ఇతర ఆర్థిక సహాయ పథకాల ద్వారా మహిళలు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.మహిళా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఆహార ప్రాసెసింగ్ (ఖీశీసరాతీశీషవంంఱఅస్త్ర) యూనిట్ల ఏర్పాటు చేపట్టనున్నట్లు తెలిపారు. మహిళలు చిన్న స్థాయి పరిశ్రమలు, ఆహార ఉత్పత్తుల తయారీ యూనిట్లు, ఉపాధి ఆధారిత కార్యకలాపాలు చేపట్టి ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ చీరల పంపిణీ, సబ్సిడీ గ్యాస్ మంజూరు, ఇందిరమ్మ గృహాల మంజూరు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను ప్రతి అర్హులైన మహిళకు చేరవేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మహిళా సంఘాలు ఐక్యంగా పనిచేసి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

